# ఘనంగా ఎమ్మెల్యే నాగరాజు దంపతుల పెళ్లిరోజు వేడుకలు

### ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1లో ఎమ్మెల్యే పెళ్లిరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



జనోదయ : వరంగల్ ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఏను మాముల ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1 గ్రామ మాజీ అధ్యక్షుడు గొలుసుల సంతోష్ మాజీ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కుంభం శివ పటేల్ నర్సింగోజు నరేంద్ర చారి ఆధ్వర్యంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు - మల్లీశ్వరి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఇందిరమ్మ ఫెస్ 1 గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, 14వ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు అడుప మహేష్ విచ్చేసి భారీ కేక్ కట్ చేసి సుమారు వంద మందికి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సౌరం సుభాష్, పులిచేరి రాధాకృష్ణ, పస్తం శంకర్, కడెం కుమార్, ఈర్ల రాజేందర్, వరంగల్ భాషాభాయ్, బండ్ల సురేందర్,ఏకాబ్రా చారి, తిరుపతి పస్తం కల్నాయక్, యూత్ నాయకులు సౌరం టోనీ, పిట్ట సుధీర్ వివిధ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1 ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో హెచ్పివి వ్యాక్సినేషన్ ప్రారంభం



### బాలికలు - విద్యార్థినీలు భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్‌ను నివారించే దిశగా హెచ్పివి వ్యాక్సినేషన్‌ను సద్వినియోగించుకోవాలి డాక్టర్ బి.ఆర్ శాంతి ప్రియ

జనోదయ : వరంగల్ ప్రతినిధి

పీహెచ్సి దామెర ఎఎఎం కొగిల్వాయి ఆధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో 14 సంవత్సరాల బాలికలకు తేది: 09/01/2011 నుండి 09/04/2012 మధ్య జన్మించిన బాలికలకు శుక్రవారం నలుగురు విద్యార్థినీలకు హెచ్పివి వ్యాక్సిన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన డాక్టర్ బి.ఆర్ శాంతి ప్రియ మాట్లాడుతూ.. విద్యార్థినీలు హెచ్పివి వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ రాకుండా కాపాడవచ్చని అన్నారు. భారత దేశ మహిళలలో రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్ వ్యాధిగా ప్రస్తుతం ఉందన్నారు. క్యాన్సర్ ను అరికట్టేందుకు ప్రత్యేకంగా బాలికలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం హెచ్పివి వ్యాక్సిన్ ను అందిస్తున్న సందర్భంగా అవకాశాన్ని విద్యార్థినీలు, బాలికలు సద్వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈకార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం సత్య నారాయణ, సుధారాణి పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎం సౌందర్య, సింగరాజుపల్లి గ్రామ ఆశాలు ఓడ్డేపెల్లి నిరీక్షణ, ఎ రమ, శకుంతల వెంకటాపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 20న కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరనున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

### జగిత్యాలలో భారీ బహిరంగ సభకు బీఆర్ఎస్ ఏర్పాట్లు



జనోదయ : జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల రాజకీయాల్లో సంచలన పరిణామం. మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఈ నెల ఏప్రిల్ 20న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు పార్టీ నాయకత్వం సన్నాహాలు చేస్తోంది.జీవన్ రెడ్డికి పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చినట్లు సమాచారం. అలాగే త్వరలో కరీంనగర్ నుంచి భారీగా చేరికలు ఉండనున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు."పదవుల కోసమే బీఆర్ఎస్‌లోకి వెళ్తే ఆరోజే వెళ్లేవాడిని. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదు. ప్రజల పక్షాన పోరాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాను" అని తెలిపారు.ఉద్యోగాల హామీలపై కూడా ప్రశ్నించారు."రెండేళ్లలో 3 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు 17 వేల ఉద్యోగాలే ఇచ్చారు. ఇదే ప్రజలకు ఇచ్చే న్యాయమా?" అని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా విమర్శలు గుప్పించారు."సీఎం చెప్పినట్లే టీపీసీసీ నడుస్తోంది. అధిష్టానం కూడా నిస్సహాయ స్థితిలో ఉంది" అని వ్యాఖ్యానించారు.జగిత్యాలలో నిర్వహించనున్న బహిరంగ సభకు కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకావాలని విజ్ఞప్తి చేయగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు జీవన్ రెడ్డి తెలిపారు.

# ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచ్ నూతన కార్యవర్గం




### కార్యదర్శిగా రంగు శ్రీను, సహాయ కార్యదర్శిగా మహేష్

జనోదయ : గోదావరిఖని

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచి కమిటీ సమావేశం గురువారం సాయంత్రం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇందులో అర్జీ-1 బ్రాంచి నూతన కమిటీ బ్రాంచి కార్యదర్శిగా రంగు శ్రీను, సహాయ కార్యదర్శిగా మాదన మహేష్ ను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా యూనియన్ బాధ్యతలు స్వీకరించిన నాయకులకు ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్ మరియు పిట్ కార్యదర్శులు అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలు స్వీకరించిన నాయకులు అర్జీ వన్ లో ఉన్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తో పాటు యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని అగ్ర నాయకత్వం సూచించింది. ఈ సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, కవ్వంపల్లి స్వామి, బ్రాంచి ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

### జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి జే ఎస్ ఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ప్రకటన





జనోదయ : హైదరాబాద్

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై జర్నలిస్టుల సంక్షేమ సంఘం పాటుపడుతుందని జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాదులోని బోడుప్పల్ లో గల ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కమిటీని వారు అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల మంది జర్నలిస్టులు ఉన్నారని, జర్నలిస్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అక్రిడేషన్ల ప్రక్రియ శాశ్వతం కాదని పేర్కొన్నారు. అక్రిడేషన్ ఒక్కటే జర్నలిస్టు సమస్య కాదని ఇంటి స్థలాల సమస్య కూడా ఉన్నదని అన్నారు. హెల్త్ కార్డులు, జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థలలో రాయితీల విషయం తదితర ముఖ్యమైన అంశాలపై సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమస్యల సాధనకు పోరాటాలకు జర్నలిస్టులు అందరూ ఏకతాటి పైకి రావాలని ఆయన కోరారు. అనంతరం రాష్ట్ర కమిటీ ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షులుగా తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కాను గంటి రాజు, ఉపాధ్యక్షులుగా నూటంకి ప్రభాకర్, దుగ్గల ప్ర కాష్, కార్యవర్గ సభ్యులుగా శ్రీకాంత్ యాదవ్, బత్తుల సతీష్, సూరపాక రాజు, సామల విజయ్, మహిళా అధ్యక్షురాలుగా శాగంటి మంజుల తోపాటు మరికొంతమందిని రాష్ట్ర కార్యవ ర్గంలోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. రానున్న రోజు ల్లో మరింత మందిని రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకుంటామని అన్నారు.సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బాలే శం, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ల సమ్మెకు కందుల సంధ్యారాణి మద్దతు



జనోదయ : గోదావరిఖని

రామగుండం మండలం మల్యాలపల్లి సబ్‌స్టేషన్ ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ చేపట్టిన నిరవధిక సమ్మె, 3వ రోజుకు చేరిన నేపథ్యంలో శుక్రవారం బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి ఆ సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...తెలంగాణ విద్యుత్ రంగంలో అహర్నిశలు శ్రమిస్తున్న 20 వేల మంది ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లకు బీజేపీ పార్టీ పక్షాన తన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు ప్రభుత్వంపై సమరశంఖం పూరించారు. రాష్ట్రానికి వెలుగులు పంచుతూ ప్రమాదకర పరిస్థితుల్లో విధి నిర్వహణ చేస్తున్న ఆర్టిజన్లను పాత ఏపీ సెబ్ నిబంధనల ప్రకారం తక్షణమే క్రమబద్ధీకరించాలని, వారిని సెకండ్ గ్రేడ్ కార్మికులుగా చూడటం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. గతంలో 1998 నుండి 2014 వరకు అనేక పర్యాయాలు విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ ప్రక్రియ చేపట్టిన ప్రభుత్వం, ఇప్పుడున్న కార్మికుల పట్ల మొండివైఖరి ప్రదర్శించడం వారి శ్రమను అవమానించడమేనని తెలిపారు. ప్రాణాలకు తెగించి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆర్టిజన్ల కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత పాలకులదేనని పేర్కొన్నారు కేవలం హామీలతో కాలయాపన చేయకుండా 12(3) ఒప్పందం ప్రకారం తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రామగుండం గడ్డపై కార్మికుల పక్షాన బీజేపీ అండగా ఉంటుందని, న్యాయం జరిగే వరకు అసెంబ్లీ నుండి సెక్రటేరియట్ వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వం దిగివచ్చే వరకు కార్మికులతో కలిసి ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండబోయిన భూమయ్య, అంకరి భరత్, పరకాల మురళి,బండారి శ్యామ్ పటేల్, చిలువేరు కుమార్, జక్కని బాలు, శీలారపు కళ్యాణ్, వెంకటేష్, ఏరుకొండ తిరుపతి,అల్బేరి గౌరీ శంకర్, శ్రీనివాస్, సంతోష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో మహిళ అరెస్ట్

## సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రంజిత్ కుమార్




జనోదయ : హనుమకొండ

సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో ఒక మహిళను పోలీసులు అరెస్ట్ చేసి, దొంగిలించిన బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు.వివరాలలోకి వెళితే, జతీ. చీశీ. 629/2024 ఖ/o 331(4), 305 దీచీ కు సంబంధించిన కేసులో, సుబేదారి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ తమ సిబ్బందితో కలిసి నక్కలగుట్ట జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో, ఒక మహిళ అనుమానాస్పదంగా ప్రవర్తిస్తూ చేతిలో బ్యాగుతో కంగారుగా కనిపించింది. ఆమెను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా, ఆమె తన పేరు పెరుగు సుమశ్రీ (33 సంవత్సరాలు), భర్త: సతీష్, వృత్తి: గృహిణి, నివాసం: శ్రీనివాస్ నగర్, బాలసముద్రం, హనుమకొండ అని తెలిపింది.విచారణలో, అక్టోబర్ 2024 లో తన స్నేహితురాలు మియాపురం శ్రీలత ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో, ఆ అవకాశాన్ని వినియోగించుకుని ఇంట్లోకి చొరబడి హాల్లో ఉన్న బీరువా తాళం డంబెల్ సహాయంతో పగులగొట్టి నగదు, బంగారం దొంగతనం చేసినట్లు ఒప్పుకుంది.ఆమె వద్ద నుండి సుమారు 6 తులాల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన నగలలో నెక్లెస్, జత చెవి కమ్మలు, బంగారు బిళ్ళ, ఉంగరం, గొలుసు ఉన్నాయి.అనంతరం ఆమెను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసులో ప్రతిభ కనబర్చిన ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్, ఎస్ ఐ లు కృష్ణవేణి, సోనీ, మహేందర్ రెడ్డి లను సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, ఏసీపీ పి. నర్సింహారావు అభినందించారు.

# మానసిక దివ్యాంగ చిన్నారులతో ఎంపీ డాక్టర్ కడియం కావ్య జన్మదిన వేడుకలు



జనోదయ : హనుమకొండ

హనుమకొండలోని కనకదుర్గ కాలనీలో ఎంపీ క్యాంప్ కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తన జన్మదిన వేడుకలను మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన మానసిక దివ్యాంగ చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా చిన్నారులను ఆప్యాయంగా పలకరించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య చిన్నారుల ఆరోగ్య పరిస్థితులు, చదువులు, వారి ఆసక్తులు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులకు స్వయంగా స్వీట్లు తినిపించి, వారితో సన్నిహితంగా మమేకమయ్యారు.చిన్నారులు తమ చేతులతో తయారు చేసిన కళాకృతులను ఎంపీ కి బహుమతిగా అందజేయగా, వాటిని స్వీకరించిన ఎంపీ వారికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, మానసిక దివ్యాంగ చిన్నారులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి పిల్లలకు ప్రేమ, ఆదరణ, ప్రోత్సాహం అందించాలని ఎంపీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకులు పాల్గొని ఎంపీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# భద్రకాళి చెరువు పూడికతీత పనులు వేగవంతం చేయాలి



హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

జనోదయ : హనుమకొండ

భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. భద్రకాళి చెరువులో కొనసాగుతున్న పూడికతీత పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం కాజీపేట మండలం అమ్మవారిపేటలోని ప్రభుత్వ స్థలాలలో డంపింగ్ చేస్తున్న పూడిక మట్టిని సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా చెరువులో జరుగుతున్న పూడికతీత పనుల పురోగతిని తెలుసుకుని,మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. భద్రకాళి చెరువులో తీస్తున్న పూడిక మట్టిని ప్రభుత్వ భూముల్లో క్రమపద్ధతిలో నిల్వ చేయాలని, భూముల పరిరక్షణకు ఇది ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పూడికతీత పనులను మే 15 నాటికి పూర్తిచేసే విధంగా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అమ్మవారిపేటతో పాటు ఇతర ప్రాంతాలలో పూడిక మట్టిని నిల్వ చేస్తున్న ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.మొత్తం 7.70 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు సుమారు 2 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీత పూర్తయిందని, మిగిలిన పనులను వేగవంతం చేసి లక్ష్యాన్ని సమయానికి చేరుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాగునీటి పారుదల శాఖ ఈఈ కిరణ్ కుమార్, డిఈ మధుసూదన్ రెడ్డి, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఏఈ శ్యామ్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# గుంజపడుగు సోలార్ పవర్ ప్లాంట్‌ను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా సహకార సంఘాల బృందం



జనోదయ : మంథని

మంథని మండలం గుంజపడుగు గ్రామ శివారులో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో రూ.3.20కోట్ల వ్యయంతో పిఎం కుసుమ్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన 1 మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ ను శుక్రవారం రంగారెడ్డి జిల్లా సహకార సంఘాల కార్యదర్శుల బృందం పరిశీలించింది. సోలార్ ప్లాంట్ లో మరో రెండు వారాల్లో విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా శరవేగంగా పనులు చేపడుతున్నట్లు సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ బృందానికి వివరించారు. ఈ పవర్ ప్లాంట్ లో రోజుకు 5 వేల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవి, మార్కెటింగ్ అధికారి సైదులు, శంషాబాద్ సహకార సంఘం కార్యదర్శి అర్జున్, ఉప్పరగూడ కార్యదర్శి గణేష్, తుర్కయంజల్ కార్యదర్శి రాం దాసు, బాలానగర్ కార్యదర్శి జై హింద్, మంథని సహకార సంఘ సిబ్బంది దుబ్బాక సదాశివ్, సంగినవేని నరేష్, తదితరులు పాల్గొన్నారు .

# అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు, దివ్యాంగులకు స్కూటీలు పంపిణీ

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

## పోషణ అభియాన్ కార్యక్రమానికి ప్రాధాన్యం

జనోదయ : శేరిలింగంపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం, పోషణ అభియాన్ లో భాగంగా మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ శేరిలింగంపల్లి ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో 80 మంది అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు,నలుగురు దివ్యంగులకు స్కూటీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీసీ కవిత, మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, రఘునాథ్ రెడ్డి లతో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ. .అంగన్వాడీ టీచర్లు మెరుగైన సేవలు అందించేందుకు మొబైల్ ఫోన్లు ఉపయోగపడతాయని, సమాచారం మార్పిడికి, రోజువారీ కార్యక్రమాల నిర్వహణకు ఇవి సహాయకారిగా ఉంటాయని తెలిపారు. పోషణ లోపం లేకుండా ఆరోగ్య తెలంగాణ లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఉచిత



యూనిఫార్ములు, పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారం సమయానికి అందించాలని సూచించారు. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు.ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని, అంగన్వాడీ సిబ్బందికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునందన్ రెడ్డి, గంగాధర్, ప్రసాద్, అక్బర్ ఖాన్, నరేందర్ బల్లా, సూపర్‌వైజర్లు కోమలి, మాధురి, జ్యోతి, నాగమణి, సువర్ణ, శ్రీలత, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్సకు రూ.2.50 లక్షల ఎల్ ఓ సి మంజూరు



జనోదయ : మంథని

తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని పట్టణానికి చెందిన కంద్రకుంట చంద్రికకు రూ. 2.50 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేశారు. అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆమెకు వెంటనే సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎల్‌ఓసీ అందజేశారు. ఈ సహాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## లింగంపల్లి గ్రామంలో చౌడాలమ్మ ఆలయం వద్ద కరెంట్ సరఫరా ప్రారంభం



జనోదయ : గంగాధర

గంగాధర మండలంలోని లింగంపల్లి గ్రామంలో శ్రీ చౌడాలమ్మ ఆలయం వద్ద కరెంట్ సరఫరా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గౌరవనీయులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధుల ద్వారా ఇచ్చిన మాట ప్రకారం ఈ విద్యుత్ సదుపాయం కల్పించబడింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు శ్రీ బండి సంజయ్,కుమార్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆలయం వద్ద కరెంట్ సౌకర్యం కల్పించడంతో భక్తులకు ఎంతో ఉపయోగం కలుగుతుందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి గ్రామ సర్పంచ్ ఇటవేణి శ్రీనివాస్ మరియు పాలకవర్గ సభ్యులు, బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ దూలం కళ్యాణ్, చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్, గంగాధర్ మండల ఉపాధ్యక్షుడు బొమ్మకంటి రాజిరెడ్డి, గంగాధర ఏఈ శ్రీనివాస్, గ్రామ కార్యకర్తలు ఇరవేణి మల్లికార్జున్, జుర్రు పర్శరాములు, జుర్రు మహేష్, దాది సుధాకర్, చిగురు గంగయ్య, శ్రవణ్ రావు తదితరులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనపై అవగాహన

## కళాశాల విద్యార్థులకు పోలీసుల సదస్సు

జనోదయ : చెన్నూరు

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రామగుండం గౌరవ సీపీ గారు, మంచిర్యాల డీసీపీ గారి ఆదేశాలమేరకు జైపూర్ ఏసీపీ గారి నేతృత్వంలో ఈరోజు చెన్నూర్ పట్టణ పోలీసులు చెన్నూర్ మండలం కిష్టంపేట్ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ నిర్ములనపై కళాశాల, పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మరియు కిష్టంపేట్, ఎల్లక్కపేట మరియు లింగంపల్లి గ్రామ యువకులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన జైపూర్ ఏసీపీ గారు మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాల మేరకు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని అప్పుడే వారి తల్లి దండ్రుల కష్టానికి ఫలితం దక్కుతుందని అంతేకాని చెడు అలవాట్లకు, గంజాయి త్రాగుటకు మరియు డ్రగ్స్ కు అలవాటుపడి తమ విలువైన బంగారు భవిష్యత్తుని చెడుగొట్టుకోవద్దని అదేవిదంగా ఆరోగ్యాన్ని పాడుచేసుకొనవద్దని తెలిపారు. విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాన్ని చేరుకునే దిశగా ముందు అడుగులు వేయలే తప్ప చెడు అలవాట్లు చేసుకొని వాటి మత్తులో, ఉద్రేకంలో తప్పులు చేసి నేరాలకు పాల్పడి జైలుపాలు అవకూడదని తెలిపారు. అదేవిధంగా ఇకపై గంజాయి సేవించే వారి పట్ల కఠినంగా చర్యలు వుంటాయని, నిర్మానుష ప్రదేశాలలో గంజాయి సేవించే, మద్యం సేవించే మరియు పేకాట ఆడేవారిని డ్రోన్ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారిపై నిఘా ఉంచి పట్టుకొని చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని. చెన్నూర్ పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో గంజాయి సేవించే వారి మరియు రవాణా చేసేవారి లిస్ట్ తమవద్ద వున్నదని వారిపై కదలికలపై నిఘావుంచి పట్టుకుంటామని, అదేవిదంగా గంజాయి సేవించుటకు అలవాటు పడినవారిని గుర్తించి వారిని




డీ-అడిక్షన్ సెంటర్ కు తరలిస్తామని, ఈ మధ్యనే చెన్నూర్ పట్టణానికి చెందిన ఒక మైనర్ బాలుడిని మంచిర్యాల డీ-అడిక్షన్ సెంటర్ కు తరలించి చికిత్స చేయిస్తున్నామని. గంజాయి సేవించే మరియు అమ్మకం చేసేవారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమని తెలిపారు. గంజాయి సేవించడం వల్ల కలిగే అనర్దాలు తద్వారా జరిగే దుష్పరిణామాలకు సంబంధించి కొన్ని పాటల వీడియోస్ లను ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు స్క్రీన్ పై వేసి వారికి అవగాహన కల్పించడం జరిగినది.డ్రోన్ కెమెరాతోలి నిర్మానుష్య ప్రాంతాలనులి తనిఖీ చేసిన పోలీసులు.చెన్నూర్ పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల శివారులోని నిర్మానుష్య ప్రాంతాలలో గంజాయి సేవించే, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే మరియు పేకాట ఆడే వారి ఆగడాలకు చెక్ పెట్టేందుకు చెన్నూర్ పట్టణ పోలీసులు డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షించారు, నిత్యం ఈ డ్రోన్ కెమెరాలతో పగలు రాత్రి సమయాలలో పర్యవేక్షిస్తూ పై దుష్చర్యలకు పాల్పడే వారిని పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జైపూర్ ఏసీపీ, చెన్నూర్ సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ఎస్ ఐ లు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, కిష్టంపేట్, లింగంపల్లి సర్పంచులు, కళాశాల ఉపాధ్యాయ బృందం, యువకులు, విద్యార్థిని విద్యార్థులు మరియు చెన్నూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నాలలో చలివేంద్రం ఏర్పాటు

జనోదయ : మంథని

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మంథని మండలం, కన్నాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ కూడలి వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. వెంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులు, సిద్ధపల్లి రహదారిలో ప్రయాణికులు,కూలీల దాహార్తి తీర్చేందుకు ఈఏర్పాట్లు చేశారు.సర్పంచ్‌గుడిసె గట్టయ్య సేవలను ప్రజలు అభినందించారు.కార్యక్రమంలో వార్డుసభ్యులు,పంచాయతీ కార్యదర్శి మధుకర్,గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆర్.సి.పురంలో హెల్మెట్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

## భవిష్యత్‌లో కఠిన చర్యలు
## ఇన్స్ పెక్టర్ విద్యాసాగర్ రెడ్డి హెచ్చరిక

జనోదయ : శేరిలింగంపల్లి

ఆర్.పు.పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నియంత్రణతో పాటు ప్రజలలో భద్రతా చైతన్యం పెంపొందించేందుకు మంజీరా పైప్‌లైన్ రోడ్ వద్ద శుక్రవారం హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల తల గాయాల తీవ్రత గణనీయంగా తగ్గడమే కాకుండా ప్రాణనష్టం నుంచి రక్షణ పొందవచ్చని పోలీసులు వివరించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం మరణాలు తల గాయాల వల్లనే సంభవిస్తున్న నేపథ్యంలో హెల్మెట్ వినియోగం అత్యంత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి వారికి భద్రతపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ ఆర్.విద్యా సాగర్ రెడ్డి మాట్లాడుతూ. .హెల్మెట్ ధరించడం కేవలం చట్టపరమైన నిబంధన మాత్ర




మే కాకుండా కుటుంబాన్ని కాపాడే రక్షణ కవచమని పేర్కొన్నారు. చిన్న నిర్లక్ష్యం ప్రాణనష్టానికి దారితీస్తుందని, హెల్మెట్ వాడకం ద్వారా అనేక ప్రమాదాలలో ప్రాణాలు నిలబెట్టుకోవచ్చని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని, రాబోయే రోజులలో ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టి నిబంధనలు కఠినంగా అమలు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. రాములు, ఎస్.ఐ జి. మల్లన్న, ఎస్.ఐ మల్లయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని ఆర్.సి.పురం ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# స్వీపింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



## డీఎంకు వినతి

జనోదయ : మంథని

ఉద్యోగాల కుదింపు పేరుతో తొలగించిన ఆర్టీసీ స్వీపింగ్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ మాట్లాడుతూ, బస్టాండ్ మరియు డిపోలో పని చేస్తున్న మహిళా స్వీపింగ్ కార్మికులను తొలగించడం అన్యాయమని అన్నారు. రోజువారీ కూలిపై ఆధారపడి జీవించే కష్టజీవుల పొట్టకొట్టడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో పరిశుభ్రతకు సేవలందిస్తున్న కార్మికులను తొలగించడం సరికాదని అన్నారు. యాజమాన్యం వెంటనే స్పందించి వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, రాజేశ్వరి,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

## జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే

జనోదయ : శేరిలింగంపల్లి

సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఏఎస్ శుక్రవారం అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జోన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు, 99 రోజుల ప్రణాళిక లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు.ముఖ్యమైన నిర్ణయాలు ఇంజనీరింగ్ విభాగం: 50 శాతానికి పైగా పూర్తయిన పనులను 99 రోజు ల ప్రణాళికలోగా పూర్తి చేయాలి. రోడ్లపై గుంతలను గుర్తించి ప్రతి 15 రోజులకోసారి నివేదిక ఇవ్వాలి. ఏప్రిల్ 15 లోగా పూడికతీత పనులు పూర్తి కావాలి.పార్కులు డ క్రీడలు: అమీ న్పూర్ పార్కు పనుల ఆవశ్యకతను తనిఖీ చేయాలి. ఏప్రిల్ నెలాఖరులోగా క్రీడల అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి. కొత్త స్టేడియాల కోసం ఖాళీ స్థలాలను గుర్తించి సోమవారంలోగా వివరాలు ఇవ్వాలి.టౌన్ ప్లానింగ్: పటాన్‌చె రు పరిధిలోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించా లి. ఖాజాగూడలోని వీజీ= బిల్డింగ్ సెల్లార్ స్ట్రక్చరల్ అనాలి సిస్ కోసం జీహెచ్ఎం అధికారులకు లేఖ రాయాలని ఆదేశించా రు.జంక్షన్ల అభివృద్ధి: ఫుట్‌పాత్‌లు, మీడియన్ పెయింటింగ్ పనులకు సంబంధించి సర్కిల్ వారీగా ప్రతిపాదనలను సోమ వారంలోగా సిద్ధం



చేయాలి.ట్రాఫిక్ డ నీటి నిల్వ సమస్యలు: ట్రాఫిక్ పోలీసులు గుర్తించిన 18 నీటి నిల్వ పాయింట్ల వద్ద శాశ్వత పరిష్కారాలు చూపాలి. సాధ్యం కాని చోట తాత్కాలిక చర్యలు చేపట్టా లి.ఫిర్యాదుల పరిష్కారం (Grievances): ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వారానికోసారి సమీక్షించనున్నారు.అభివృద్ధి పనుల్లో జాప్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటా యని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని హేమంత్ బోర్ఖడే ఐఏఎస్ అధికారులను ఆదేశించా రు. ఈ సమావేశంలో ఉప కమిషనర్ం మరియు అన్ని విభాగాల అధికారులు హాజరయ్యారు

# గుండెపోటుతో సీపీఐ నాయకుని మృతి



జనోదయ : బెల్లంపల్లి

బెల్లంపల్లి మండలంలోని తాళ్ల గురిజాల గ్రామానికి చెందిన మాజీ కామ్రేడ్ డాక్టర్ రాజు గురువారం రాత్రి గుండెపోటుతో మరణించారు. విషయం తెలిసిన వెంటనే సిపిఐ బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతర లక్ష్మీనారాయణ, మాల గురిజాల గ్రామ సిపిఐ కార్యదర్శి గుమాస గంగారాం లు అతని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళి ఘటించారు. కామ్రేడ్ డాక్టర్ రాజు సిపిఐ పార్టీలో అంకిత భావంతో పనిచేసిన నాయకునిగా ప్రజలతో గుర్తింపు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు మెరుగు పోచం, జూపాక సురేందర్, మాజీ సర్పంచ్ దుగుట తిరుపతి, కలాలి భూమేశ్వర్, అనుదీప్, భోగి కుమార్ పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు సంఘీభావం తెలిపిన ఏఐటీయూసీ

## సామిల్ అండ్ టింబర్ డిపో హమాలీ కార్మికుల కూలీ రేట్లను 100% పెంచాలి
## సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా

జనోదయ : వరంగల్ ప్రతినిధి

ఖమ్మం రోడ్డు లోని సామిల్ అండ్ టింబర్ డిపో కార్మికుల (ఏఐటీయూసీ అనుబంధం) మూడో రోజు సమ్మెలో భాగంగా కార్మికులకు సంఘీభావం తెలుపుతూ.. వారిని ఉద్దేశించి సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా హమాలి కూలీ రేట్లు పెంచకపోవడం వల్ల హమాలి కార్మికులు తీవ్ర ఇబ్బందులకు




గురి అవుతున్నారని టింబర్ డిపో యజమాన్యం హమాలీ కార్మికులను కాదని క్రేన్లతో లోడులు దింపించడం వల్ల హమాలి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని బహిరంగ మార్కెట్లలో నిత్యవసర వస్తు ధరలు పెరగడం వల్ల చాలీచాలని కూలీరేట్లతో కార్మికులు తినడానికి తిండి లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఇప్పుడున్న పరిస్థితులను బట్టి సామిల్ టింబర్ డిపో హమాలి కార్మికుల రేట్లను 100% పెంచి ఇవ్వాలని కార్మికులకు జు×గ్రాఫీ సదుపాయాన్ని కల్పించాలని డిపోల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని తక్షణమే కార్మికులతో చర్చలు జరిపి రేట్లు పెంచి శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని లేనియెడల కార్మికులను కూడగట్టి సమ్మెను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి జాన్ పాల్, హమాలీ కార్మికులు ఎండి యాకుబ్, బండారి బిక్షపతి, పిట్టల శ్రీను, కుమార్, బండి శ్రీను, కుప్పాల కుమార్, వేంకటేష్, నూనె బాబు, కోక మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

# మంథని పుష్కర ఘాటు వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

### ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



జనోదయ : మంథని

పుష్కరాల ఘాట్లకు వెళ్లే రోడ్లను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఇంజనీరింగ్ చీఫ్ మోహన్ నాయక్‌లితో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని మంథని, గోలివాడ గోదావరిఖని పుష్కర ఘాట్లకు వెళ్లే రహదారులను నిర్ణీత సమయంలో గా పూర్తి చేయాలని, పుష్కరాల సమయంలో గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర వద్ద రోజుకు 30 వేల మంది భక్తులు వస్తారనే అంచనా తో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర వద్ద 50 శాతం వరకు శాశ్వత పనులు పూర్తయ్యాయని, అక్కడ స్నానాల ఘాట్, కళ్యాణ కట్ట, పిండ ప్రధానం చేసే స్థలం ఏర్పాటు పనులు రోజుకు లక్ష మంది భక్తులు వచ్చిన తట్టుకునేలా చేపట్టాలన్నారు. సుందిళ్ల గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద రోడ్ల మరమ్మత్తు పనులు, బ్యారెజీ వద్ద రోడ్డు డబుల్ లైన్ చేయాలన్నారు. ఇన్ అండ్ అవుట్ మార్గాల ఏర్పాటు మంథని గౌతమేశ్వర ఆలయం వద్ద గోదావరి పుష్కరాల సమయంలో రోజుకు రెండు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని , ఇక్కడ సురబండేశ్వర్ స్వామి టెంపుల్ నుండి శివాలయం వరకు ఉన్న ఘాట్ వద్ద ఇన్ అండ్ ఔట్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. మంథని పుష్కర ఘాట్ వద్ద హెలిపాడ్ మంథని పట్టణంలోని అన్ని దేవాలయాలకు అంతర్గత రోడ్లు నిర్మించాలని, పుష్కర ఘాటు వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఇఇ బావ్ సింగ్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ హోమియోపతి దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జనోదయ : జగిత్యాల ప్రతినిధి

జగిత్యాలలోని మాతా శిశు ఆసుపత్రిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయుష్ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ హోమియోపతి దినోత్సవం (ఆయుష్ డే) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోమియోపతి వైద్య సృష్టికర్త డా. సి. ఎఫ్. ఎస్. హెన్మాన్ జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. భారతదేశ సనాతన వైద్య సంప్రదాయంలో హోమియోపతికి విశేష స్థానం ఉందని ఎమ్మెల్యే పేర్కొంటూ, ప్రపంచంలో తొలి కటరాక్ట్ చికిత్స చేసిన ఘనత సుశ్రుతుడుకు దక్కిందని గుర్తుచేశారు. సమతౌల్య ఆరోగ్యానికి హోమియోపతి ఉత్తమమైన వైద్య విధానమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. మానవ జీవన విధానంలో యోగా భాగంగా ఉండాలని, రోగం వచ్చిన తర్వాత చికిత్స చేయడంకన్నా ముందస్తు జాగ్రత్తలే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, డీఎంహెచ్ఓ సుజాత, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ డా. కృష్ణమూర్తి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. సునీల్, డా. నరేష్, కౌన్సిలర్లు ప్రశాంత్ రావు, దుమాల రాజ్‌కుమార్, సర్పంచ్ మోహన్ రెడ్డి, ఏఓ (మెప్మ) శ్రీనివాస్, నాయకులు కోటేశ్వర రావు, ప్రవీణ్ రావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ ప రిధిలో ఉన్న శ్రీరామ్ నగర్, రాఘవేంద్ర, రాజరాజేశ్వరి కాల నీలలో అక్రమ నిర్మాణాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. పట్టణ ప్రణాళిక విభాగం పర్యవేక్షణ లోపంతో ఈ నిర్మాణా లు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తు న్నారు. ప్రస్తుతం రెండు నుంచి మూడు అంతస్తులకు మాత్ర మే అనుమతి ఉన్నప్పటికీ, గృహ నిర్మాణదారులు అధిక అద్దెల ఆశతో 6 నుండి 7 అంతస్తుల వరకు నిర్మాణాలు చేపడుతున్నారు.**

## పట్టణ ప్రణాళిక విభాగం నిర్లక్ష్యం..

# శ్రీరామ్‌నగర్‌లో అక్రమ నిర్మాణాల రాజ్యం

### అనుమతి 2-3 అంతస్తులకు..
### నిర్మాణాలు మాత్రం 6-7 ఫ్లోర్లు
### డ్రైనేజీ సమస్యలు, ట్రాఫిక్ జామ్‌లతో కాలనీవాసుల ఇబ్బందులు
### ఫిర్యాదులు చేసినా స్పందన లేదు
### సిఎంసి అధికారులపై ఆగ్రహం





జనోదయ : శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న శ్రీరామ్ నగర్, రాఘవేంద్ర, రాజరాజేశ్వరి కాలనీలలో అక్రమ నిర్మాణాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. పట్టణ ప్రణాళిక విభాగం పర్యవేక్షణ లోపంతో ఈ నిర్మాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం రెండు నుంచి మూడు అంతస్తులకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, గృహ నిర్మాణదారులు అధిక అద్దెల ఆశతో 6 నుండి 7 అంతస్తుల వరకు నిర్మాణాలు చేపడుతున్నారు. ముఖ్యంగా శ్రీరామ్ నగర్ బి బ్లాక్‌లోని ప్లాట్ నంబర్లు 332, 331, 1015 వద్ద భారీగా అదనపు అంతస్తుల నిర్మాణాలు వెలసినట్లు తెలుస్తోంది. స్థానిక ప్రజలు, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "పెరుగుతున్న సమస్యలు" అక్రమ నిర్మాణాల వల్ల కాలనీలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ తరచుగా పొంగిపొర్లడం. దుర్గంధ సమస్యతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు. ట్రాఫిక్ రద్దీ పెరగడం. పార్కింగ్ సౌకర్యాల లేకపోవడం. అధిక నీటి వినియోగంతో బోర్లు ఎండిపోవడం. ట్యాంకర్ నీటిపై ఆధారపడాల్సిన పరిస్థితి. 100 నుండి 300 గజాల స్థలాలలో పరిమితికి మించి అంతస్తులు నిర్మించడం వల్ల రోడ్లపై వాహనాలు పార్క్ చేయాల్సి వస్తోంది. దీని కారణంగా అంబులెన్స్, ఫైర్ సర్వీసులు వంటి ఎమర్జెన్సీ సేవలు సకాలంలో అందడం కష్టమవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "ప్రజల ఆవేదన" హాస్టల్ నిర్వహణలు పెరగడం వల్ల కూడా నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంపై పలువురు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎటువంటి చర్యలు కనిపించడం లేదని తెలిపారు. అక్రమ నిర్మాణాలు బిల్డర్లకు లాభాలు తెచ్చిపెడు తున్నప్పటికీ, కాలనీవాసులు మాత్రం నీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, ట్రాఫిక్ ఇబ్బందులతో బాధపడు తున్నారని పేర్కొన్నారు. "డిమాండ్" ప్రజా పాలనలో ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఉన్న డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు తక్షణమే స్పందించి, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్కింగ్, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని, భవిష్యత్తులో ఇలాంటి నిర్మాణాలను కట్టడి చేయాలని, స్థానిక నివాసులు, సీనియర్ సిటిజన్లు, రిటైర్డ్ అధికారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.


